గంభీరావుపేట: ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ సుతారి సంపూర్ణ కుటుంబ సభ్యులతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల రూరల్: పెద్దూరులో కార్యకర్త సురేశ్ భార్య సంధ్యకు బీమా చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో నవ దంపతులతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తోట ఆగయ్య, జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు

ఆశీర్వదిస్తూ.. భరోసానిస్తూ..

• సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన • పలు శుభకార్యాలకు హాజరు • బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

కేటీఆర్ క్రికెట్ కప్ టోర్నీ విజేతకు ట్రోఫీ అందజేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

సిరిసిల్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పర్యటించారు. పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.

– గంభీరావుపేట/ సిరిసిల్ల రూరల్/ ఎల్లారెడ్డిపేట/ ముస్తాబాద్, ఫిబ్రవరి 28

• గంభీరావుపేట మండలం గంజిసింగవరంలో ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ సుతారి సంపూర్ణ కూతురు గాయత్రి–మహేశ్ వివాహం ఇటీవల కాగా, నూతన వధూవరులను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆశీర్వదించారు. తర్వాత జగదాంబతండాలో దమ్మన్నపేట ఎంపీటీసీ ముడావత్ కవిత గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడి నుంచి మల్లుపల్లిలో మాజీసర్పంచ్ గడ్డి ఎల్లవ్వ భర్త ముత్తయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, నాయకులు ద్యానబోయిన రాజేందర్, కమ్మరి రాజారాం, మోతె రాజిరెడ్డి, అంబర్‌సింగ్, సుతారి బాలరాజు, బాల్యానాయక్, గంద్యాడపు రాజు, ఎర్ర రామాంజగౌడ్, స్వామి, తదితరులు ఉన్నారు.

• ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అందె బాలయ్య–గంగవ్వ దంపతుల కుమారుడు ఈశ్వర్–శృతిమ వివాహం ఈ నెల 18న జరుగగా, బుధవారం నవ దంపతులను ఎమ్మెల్యే కేటీఆర్ ఆశీర్వదించారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుళ్లపల్లి నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అందె సురేశ్, నాయకులు కొండ ఆంజనేయులుగౌడ్, సద్దాం ఉన్నారు.

క్రీడాకారులు రాణించాలి

క్రీడల్లో ప్రతిభను చాటి రాష్ర్టానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మదీన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేటీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్లతో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ సలీం, బొల్లి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ పండుగకు రావాలని ఆహ్వానం

ముస్తాబాద్ మండల కేంద్రంలో మార్చి ఒకటి నుంచి నిర్వహించే పులి చేరుకుంట మైసమ్మ పండుగ వేడుకలకు రావాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు బుధవారం గంభీరావుపేట మండలంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ బండారు సత్తయ్య, తాళ్ల రాజు, బద్దిపడగ ప్రతాపరెడ్డి, పుల్లూరి రవి, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఆలయ కమిటీ సభ్యులు

కార్యకర్తలకు అండగా ఉంటాం

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరుకు చెందిన కార్యకర్త జెట్టి సురేశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.2లక్షల బీమా చెక్కును సురేశ్ భార్య సంధ్యకు అందించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు ఎరవెల్లి వెంకటరమణారావు, జూపల్లి శ్రీనాథరావు, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్‌యాదవ్, గండ్ర రమేశ్‌రావు, తిరుపతినాయక్, మెడుదుల దేవయ్య, షేక్‌అలీ, రాజు, నారాయణ ఉన్నారు. తర్వాత సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో బీఆర్‌ఎస్ సీనియర్ నేత గుగ్గిళ్ల అజయ్‌గౌడ్ నివాసానికి కేటీఆర్ వెళ్లారు. నూతన గృహప్రవేశం చేసిన అజయ్ దంపతులను ఆశీర్వదించారు.

రాజన్న భక్తులకు ఇబ్బందులు రానివ్వద్దు

• 500 వసతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు
• రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ, ఫిబ్రవరి 28: వేములవాడ రాజన్న సన్నిధిలో మార్చి7, 8, 9 తేదీల్లో జరిగే మహా శివరాత్రి జాతరకు వేడుకలకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌పై బుధవారం మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్, ఈవో కృష్ణప్రసాద్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. రాజన్న సన్నిధికి వచ్చే మహిళా భక్తులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని యథావిధిగా కొనసాగిస్తామని చెప్పారు. జాతరలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేక పాస్‌లను రద్దు చేస్తూ, వాటి స్థానంలో ₹300 టికెట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జాతర అనంతరం భక్తులకు బ్రేక్ దర్శనాన్ని అమలు చేయాలని సూచించారు. దాతల సహాయంతో 500 గదులను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. శ్రీశైలం, తిరుపతి తరహాలో ఇక్కడ కూడా సేవలందించేందుకు గానూ గదుల నిర్మాణానికి చొరవ చూపాలన్నారు. నిత్యం భక్తులకు అన్నదానం చేయాలన్నారు. అనంతరం జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విప్ మాట్లాడుతూ, మురుగుకాలువల నిర్మాణంలో భాగంగా జాతరగ్రౌండ్‌లో పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మతు చేయాలని సెస్ అధికారులను ఆదేశించినా.. ఇప్పటి వరకు స్తంభం వేయలేదని ప్రభుత్వ విప్ అధికారులను నిలదీశారు. అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన పనుల్లో కూడా నిర్లక్ష్యంగా ఉండొద్దని మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారుల్లో సమన్వయలోపం సరికాదని కలెక్టర్ అనురాగ్‌జయంతి ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతకుముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ వీరిని ఆశీర్వదించగా, ఈవో కృష్ణప్రసాద్ ప్రసాదాలు అందించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఎస్పీ నాగేంద్రాచారి, ఈవో కృష్ణప్రసాద్, ఆలయ ఈఈ రాజేశ్, ఆర్టీసీ ఆర్‌ఎం సుచరిత, సెస్ ఎండీ సూర్యచందర్, ఏడీ శ్రీధర్, ఏఈ సిద్ధార్థ, ఆర్‌అండ్‌బీ డీఈ శాంతయ్య, ఇరిగేషన్ డీఈలు ప్రశాంత్‌కుమార్, శ్రీనివాస్, ప్రజా ఆరోగ్యం విభాగం డీఈ తిరుపతి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పాల్గొన్నారు.

ఆర్డీవోల బదిలీ

కలెక్టరేట్, ఫిబ్రవరి 28: సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల ఆర్డీవో ఎన్ ఆనంద్‌కుమార్‌ను కోరుట్ల ఆర్డీవోగా, వేములవాడ ఆర్డీవో మధుసూదన్‌ను జగిత్యాల ఆర్డీవోగా బదిలీ అయ్యారు. కాగా హన్మకొండ ఆర్డీవోగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్ రమేశ్‌ను సిరిసిల్లకు, కోరుట్ల ఆర్డీవోగా పని చేస్తున్న ఎస్ రాజేశ్వర్‌ను వేములవాడ ఆర్డీవోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు.

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు: ఎస్పీ

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 28: పోలీస్ ఉద్యోగంలో అంకిత భావంతో పని చేస్తేనే మంచి గుర్తింపు ఉంటుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న హోంగార్డు రవీందర్‌ను బుధవారం సన్మానించి అభినందనలు తెలిపారు. రిటైర్డ్‌మెంట్ కేవలం వృత్తికే గానీ, వ్యక్తిత్వానికి కాదని వివరించారు. జిల్లాలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న వారు సేవలు మరువలేనివన్నారు. వెల్ఫేర్ ఫండ్ నుంచి ఆర్థిక సాయంగా రూ.10వేలు అందించారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, ఆర్మ్‌డ్ డీఎస్పీ గంగాధర్, ఆర్ఐ రమేశ్ ఉన్నారు.

భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 28: భూకబ్జాలకు పాల్పడిన పెద్దూరి తిరుపతిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన గజభీంకార్ రాధాబాయి 1996లో భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన పెద్దూరి తిరుపతి బెదిరింపులకు పాల్పడి 20గుంటల భూమిని ఆక్రమించడంతో, బాధితురాలు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

నకిలీ గల్ఫ్‌ఏజెంట్ అరెస్ట్

వేములవాడ, ఫిబ్రవరి 28: వేములవాడ పట్టణ పరిధిలోని కోనాయపల్లిలో ఆఫీస్ పెట్టుకొని విదేశాలకు పంపిస్తానని మోసాలకు పాల్పడుతున్న బోయినపల్లికి చెందిన పెగ్గర్ల చంద్రశేఖర్ అనే నకిలీ గల్ఫ్ ఏజెంట్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం.. కోనరావుపేట మండలం కొండాపూర్‌కు చెందిన మల్యాల దుర్గయ్యను ఉక్రెయిన్‌కు పంపిస్తానని రూ.2.75లక్షలు తీసుకొని పంపడం లేదు. అడిగిన ప్రతిసారి మాట దాటవేస్తూ మోసానికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు. ఎక్కడైనా నకిలీ గల్ఫ్ ఏజెంట్లు ఉంటే జిల్లా ప్రత్యేక పోలీస్ విభాగం సీఐకి కాల్ (87126 56411) చేయాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

రుద్రంగి, ఫిబ్రవరి 28: జడ్పీ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని జడ్పీటీసీ గట్ల మీనయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 16వ వార్డులో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజ్ పనులకు జడ్పీ నిధుల నుంచి రూ.7.50లక్షలు మంజూరు కాగా, సంబంధిత నిర్మాణాలకు బుధవారం భూమిపూజ చేశారు. ఇక్కడ నేతలు గంగం మహేశ్, కేసీరెడ్డి నర్సారెడ్డి, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, గొల్లెం నర్సింగ్, తలారి నర్సయ్య, దాసరి గంగారాజం, ఓంప్రకాశ్ ఉన్నారు.

పంటపొలాల పరిశీలన

గంభీరావుపేట, ఫిబ్రవరి 28: లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాల్లోని వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు, జింక్‌లోపం, అగ్గి తెగులు ఉధృతిని గమనించారు. సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఇక్కడ ఏఈవోలు గౌతమి, సాయి, అజయ్ ఉన్నారు.

తొలిరోజు ప్రశాంతం

• ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 4,125మంది విద్యార్థుల హాజరు

తెలంగాణచౌక్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 28: జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు తొలిరోజు బుధవారం ప్రశాంతం వాతావరణంలో ప్రారంభమైనట్లు డీఐఈవో సీహెచ్ మోహన్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 18పరీక్షా కేంద్రాల్లో 4,309మంది విద్యార్థులకు గానూ 4,125 మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయన చెప్పారు. నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు కేంద్రాలకు గంట ముందే చేరుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమలులో ఉండగా, జిరాక్స్ సెంటర్లు మూసివేయించారు. విద్యార్థులను తనిఖీలు చేసిన తర్వాతనే కేంద్రాలకు పంపించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

వేములవాడ/ కోనరావుపేట/రుద్రంగి/ఇల్లంతకుంట/చందుర్తి, ఫిబ్రవరి 28: ఇంటర్ ఫస్టియర్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. వేములవాడలోని పలు సెంటర్లలో మొత్తం 809మంది విద్యార్థులకు గానూ 760 మంది పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. కోనరావుపేటలో 326మంది విద్యార్థులకు గానూ 318మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తెలిపారు. రుద్రంగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 87మంది విద్యార్థులకు గానూ 82మంది హాజరైయ్యారని ప్రిన్సిపాల్ గంగయ్య, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తెలిపారు. ఇల్లంతకుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 271మందికి గానూ 264మంది హాజరైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మల్లారెడ్డి తెలిపారు. అలాగే చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 71మంది గానూ 69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ మల్లేశం చెప్పారు.

7న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

వేములవాడ, ఫిబ్రవరి 28: వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికను మార్చి7న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు కమిషనర్ అన్వేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నిక ఈ నెల 12న నిర్వహించాల్సి ఉండ గా, అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున తాను హాజరుకాలేకపోతున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సంఘాన్ని కోరిన నేపథ్యంలో తిరిగి మార్చి7న ఉదయం 11గంటలకు కలెక్టర్ నియమించిన గెజిటెడ్ అధికారితో ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. అలాగే వైస్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో గురువారం నిర్వహించాల్సిన బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేశామని ఆయన చెప్పారు.

రేపాకలో వైద్యశిబిరం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 28: రేపాకలో పచ్చకామెర్లు వచ్చాయనే సమాచారం మేరకు బుధవారం రెండో రోజూ సైతం మండల వైద్యాధికారులు మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి రజిత గ్రామంలో పర్యటించారు. గ్రామంలో అనుమానిత జాండిస్ కేసులు ఉండడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అనుమానితులుగా ఉన్న 21మందికి వైద్య పరీక్షలు చేసి, 14మంది రక్త నమూనాలను సేకరించామన్నారు. గురువారం కూడా గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 28: విద్యార్థులు చిన్ననాటి నుంచే సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని ఎస్‌ఆర్‌ఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజగోపాల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. శివనగర్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ హాజరయ్యారు.

ఘనంగా సైన్స్ డే

గంభీరావుపేట: విద్యార్థులు రూపొందించిన పలు ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగాలి: కేటీఆర్

గంభీరావుపేట, ఫిబ్రవరి 28: విద్యార్థులు ఉత్తమ ప్రయోగాలు చేసి గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన జాతీయ సైన్స్ ఫెయిర్‌కు కేటీఆర్ హాజరయ్యారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూల మాల వేశారు. తర్వాత విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను పరిశీలించి, వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

వేములవాడ/ ఇల్లంతకుంట/ముస్తాబాద్/వీర్నపల్లి/ కోనరావుపేట/రుద్రంగి/ చందుర్తి/వేములవాడ రూరల్/ ఎల్లారెడ్డిపేట/వేములవాడ రూరల్/ సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 28: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాల్లో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎగ్జిబిట్లను జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, నాయకులు పరిశీలించి విద్యార్థులను అభినందించారు.

• వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ అందించారు. అలాగే అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజగోపాల్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. నూకలమర్రి జడ్పీహెచ్‌లో విద్యార్థులకు సైన్స్ డయాగ్రమ్స్ కాంపిటేషన్ నిర్వహించగా, ప్రతిభ చూపిన వారిని హెచ్‌ఎం సదానందం అభినందించారు.

• వేములవాడలోని మైనార్టీ గురుకుల పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలల్లో సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ప్రిన్సిపాల్ రాజేశ్, ఉపాధ్యాయులు పరిశీలించి అభినందించారు.

• ఇల్లంతకుంటలోని వాణీనికేతన్, శ్రీవాణి పాఠశాలలో విద్యార్థులు పలు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని వాణీనికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. క్విజ్ పోటీల్లో పెద్దలింగాపూర్‌కు చెందిన వెగ్గలం స్వాతి మణికంఠ ద్వితీయ బహుమతి సాధించగా, పలువురు అభినందించారు.

• ముస్తాబాద్ మండలంలోని పలు పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు చేసిన ప్రయోగాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పరిశీలించారు.

• వీర్నపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఇక్కడ హెచ్‌ఎంలు కోత్వల్ ప్రవీణ్, తుమ్మ శ్రీనివాస్, టీచర్లు ఉన్నారు.

• కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎం మంజులాదేవి విద్యార్థుల ప్రదర్శనలు చూసి వారిని అభినందించారు.

• రుద్రంగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించారు. ఇక్కడ కరస్పాండెంట్ నరేశ్, ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

• చందుర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలను ఎంపీటీసీ పులి రేణుక పరిశీలించారు. ఇక్కడ తిప్పని శ్రీనివాస్, గొట్టె ప్రభాకర్, పులి సత్యం, దారం రామచంద్రం, పోతురాజు రవి, హెచ్‌శ్రీం బొగ్గారపు శంకర్, వికృతి లక్ష్మీనారాయణ ఉన్నారు.

• తంగళ్లపల్లిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను డీఈవో రమేశ్‌కుమార్ పరిశీలించారు. ఐఏపీటీ తరపున సిద్దిపేట ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ మధుసూదన్ రూ.10వేలు వితరణ చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రజినీ, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట: వాణీనికేతన్ పాఠశాలలో సైన్స్‌ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఏజ్@8.. బర్త్‌డే@2

అమ్మనాన్న అక్కతో తక్కళ్ల ప్రీతమ్‌రెడ్డి

సాధారణంగా ఏడాదికి 365 రోజులుంటే లీప్ సంవత్సరంలో మాత్రం ఒక రోజు అదనంగా వస్తుంది. అది కూడా ఫిబ్రవరిలోనే.. ఈ నెల 29న పుట్టినవారు లేదా పెండ్లి చేసుకున్న వారంతా నాలుగేండ్లకోసారి వేడుకలు జరుపుకొంటారు. ఇలాంటి అరుదైన వేడుకలను కోనరావుపేట మండలం మామిడిపల్లిలో ఓ బాలుడు జరుపుకొంటున్నాడు. తక్కళ్ల రామురెడ్డి–రేణుకారెడ్డి దంపతులకు కూతురు వేదామిథునరెడ్డి, కుమారుడు ప్రీతమ్‌రెడ్డి ఉన్నారు. కుమారుడు 2016 ఫిబ్రవరి 29న జన్మించాడు. ఇప్పుడు ఇతడికి వయస్సు ఎనిమిదేళ్లయిన బర్త్‌డే మాత్రం రెండోది. దీంతో ఈ అరుదైన రోజుకోసం వారు ఎదురు చూస్తున్నారు. ఈ పుట్టిన రోజు తమ ఇంట్లో పండుగలాంటిదని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– కోనరావుపేట, ఫిబ్రవరి 28

'గురుకులం'లో ఎలుకల బెడద

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 28: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని బాలికల గురుకుల పాఠశాలలో ఎలుకల బెడదతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో విద్యార్థుల నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు విద్యార్థుల కాళ్ల ను కొరుకుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319447-All

PLOT FOR SALE

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

CHANGE OF NAME

★ I, CHINTA KRANTHIKUMAR, R/o. 7-1-740/2, Mankammathota, Karimnagar, TS, have Changed My Name CHINTHA KRANTHI KUMAR, S/o. Bairaiah. NT-311641

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

THE KARIMNAGAR DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., KARIMNAGAR
SIKHWADI, OPP-I-TOWN POLICE STATION, KARIMNAGAR-505001
Email: kdccbpremises@gmail.com, Our website: www.karimnagardccb.org
Contact: 9666408861, 7702700508, 7893645554
KDCCB

SHORT TENDER NOTICE

Office of The Karimnagar District Cooperative Central Bank Ltd., Karimnagar, invites sealed tender from Class-1 Contractors registered with State Government for the construction of Bank buildings in Erstwhile Karimnagar District at the following locations.

Sl.No.	Name of the Work	Location	Estimated Cost (in Lakhs)
1	Construction of Bank Building for Sultanabad Branch	Sultanabad (V), Sultanabad (M), Peddapalli District	83.14
2	Construction of Bank Building for Manthani Branch	Pejerukatta Area Locality, Manthani Municipality(MP), Peddapalli District	78.10
3	Construction of Bank Building for Bejjanki Branch	Bejjanki (V), Bejjanki (M), Siddipet District	65.95
4	Construction of Bank Building for Kamanpur Branch	Kamanpur (V), Kamanpur (M), Peddapalli District	79.13
5	Construction of Bank Building for Mallapur Branch	Mallapur (V), Mallapur (M), Jagityal District	66.12
6	Construction of Bank Building for Mutharam Branch	Mutharam (V), Manthani (M), Peddapalli District	63.88

The Tender document can be obtained from Deputy General Manager (Admin), The Karimnagar District Cooperative Central Bank Ltd., Karimnagar from 10:30AM of Dt:29/02/2024 to 01:00PM of Dt:06/03/2024. Tenders should be submitted before 03:00PM of Dt:06/03/2024.
Date of opening tenders is on Dt:06/03/2024 at 05:00PM

Date:28/02/2024

Sd/-
Chief Executive Officer